నేను చుట్టూ చూసాను. అల్లంత దూరంలో ప్రసాద్ కనిపించాడు. నాకు చాలా సంతోషం కలిగింది. "ప్రసాద్ ! ప్రసాద్ !" గట్టిగా పిలిచాను. నేనెంత పిల్చినా ప్రసాదు పలకలేదు. అసలు ఇటువైపే చూడలేదు.

కథ

"ఒరేయ్ ప్రసాద్ ! నేనురా.... జగదీష్ని...." అని అతని వెనకే గబగబా అడుగులేస్తూ అరిచాను. అయినా అదేం చిత్రమో ప్రసాదు వెనక్కి తిరిగి చూడనైనా చూడలేదు. అసలింతకీ వాడు నా స్నేహితుడు ప్రసాదేనా.... అన్న సందేహం కలిగింది! అవును నేనే పొరపాటు పడ్తున్నానేమో ?!!

# నేనెవర్ని ?!!




ఇంకొంచెం ముందుకు నడిచాను. ఆశ్చర్యం.... ఆనందం !

నా కొడుకు మాధవ్ ! మారుతీ కారు డ్రైవ్ చేసుకుని వస్తూ కనిపించాడు! ఎంత హేండ్‌సమ్‌గా వున్నాడు ! పెద్ద ఆఫీసరు వుద్యోగం చేస్తున్నాడు కాబోలు ! కారు మెయిన్‌టెయిన్ చేస్తున్నాడు కదా. నా కొడుకుని నేనుపోల్చుకోగలను. వాడ్ని చూస్తూంటే నా మనసు సంతోషంతో పొంగిపోయింది.

"మాధవ్ ! మాధవ్ ! బాబూ మాధవ్ !" గట్టిగా పిలిచాను. మాధవ్ వినిపించుకోలేదు. నేను వాడి కారు కెదురుగా నించుని "ఒరేయ్ మాధవ్ ! నేనురా. మీ నాన్నని" అని గట్టిగా అన్నాను. అయినా వాడు పలకలేదు. ఇటు చూడనే లేదు. పైగా దేనికో విసుక్కుంటున్నాడు. అదేపనిగా హారన్ మోగిస్తున్నాడు. ఎవరో వచ్చి నన్ను పక్కకి తోసారు. తర్వాత మాధవ్ కారుని ముందుకి పోనిచ్చాడు. నాకు చాలా బాధ కలిగింది. నా కొడుకు నన్ను పోల్చకపోవడం ఏమిటి నా దురదృష్టం కాకపోతే?! నాకు తెలిసినవాళ్ళు

శ్రీమతి న్యాయపతి కమలారాంజీ

కొంతమంది కనిపించారు. వాళ్ళందర్నీ గుర్తు పెట్టుకుని మరీ పిలిచాను. ఎవరూ పలకలేదు. ఒక్కడు కూడా నన్ను పోల్చుకోలేదు. పలకరించలేదు. నాకు ఏడుపు వచ్చింది. ఇన్నాళ్ళూ జైల్లో వుండి వచ్చినందుకు వీళ్ళంతా నన్ను హీనంగా చూస్తున్నారేమో అనిపించింది. నా రక్తం పంచుకు పుట్టిన కొడుకు కూడా నన్ను పోల్చకుండా, పలకరించకుండా, పట్టించుకోకుండా వెళ్ళిపోవడం నాకు మరీ బాధ కలిగించింది.

నా భార్య అన్నపూర్ణ చాలా మంచిది. నేనంటే ప్రాణం దానికి, తను తప్పకుండా నన్ను పోల్చుకుంటుంది. "ఏవండీ! వచ్చారా ? ఎలా వున్నారు? బాగున్నారా ?" అని అడుగుతుంది ఆప్యాయంగా. కొత్త ఆశ చిగురించింది నాలో.

నేను మా ఇంటిముందుకొచ్చి నిల్చు న్నాను. అన్నపూర్ణ చెత్త బయట పారెయ్యడానికి వచ్చింది. నా సంతోషానికి అవధుల్లేవు.

"పూర్ణా ! పూర్ణా !" అని ఆప్యా యంగా పిల్చాను. ఒక్కసారి నా వైపు చూసింది. అంతే. వెంటనే లోపలికి వెళ్ళి పోయింది. ఇంతలో నా కూతురు సాకేత దేనికో ఇవతలకొచ్చింది. అది బ్యాంకులో వుద్యోగం చేస్తున్నాది. ఇంకా పెళ్లి అయి వుండదు. పెళ్ళయితే ఇక్కడెందుకుం టుంది? అత్తవారింట్లోనో, మొగుడి దగ్గరో వుంటుంది గాని... అనుకున్నాను. కాస్త వళ్లు చేసినట్టుంది.

"అమ్మా ! సాకేతా!" అని మెల్లిగా పిలి చాను. అసలు నా పిలుపే వినబడనట్టు లోపలికి వెళ్ళిపోయింది. అప్పుడు అర్థమైంది నాకు నా రూపం పూర్తిగా మారిపోయిందని. నా వాళ్ళం దరూ నా భార్య, కొడుకు, కూతురు, స్నేహితులు ఎవరూ నన్ను పోల్చుకోవడం లేదు. అయ్యో! నేనిప్పుడు ఏం చెయ్యడం? ఏం చెయ్యగలను? నా ఇంట్లోకి వెళ్లడానికి నాకే ఏదో జంకు. భయం. నన్ను వాళ్లలోపలికి రానిస్తారో లేదోనని. అవును మరి వాళ్ల ప్రవర్తనలో న్యాయం వుంది. నేను వాళ్లని ఎంత హింసించాను !.......

✿ ✿ ✿

గతం గుర్తు చేసుకుంటున్నాను.

రోజూ రాత్రిళ్లు తాగొచ్చి అన్నపూర్ణని చితక బాదేవాడ్ని. జబ్బ పట్టుకుని ఈడ్చి తన్నేవాడిని. పాపం అన్నపూర్ణ కుమిలి కుమిలి ఏడ్చేది. భూదేవికున్నంత ఓర్పు నా భార్యకుంది.

"ఇంతలా తాగితే మీ వళ్లు పాడవు తుందండీ. ఈ దిక్కుమాలిన తాగుడు మానే యండి అంటే వినరు." అని బాధపడేది. నా చేత దెబ్బలు తిన్నందుకు తనకి బాధ లేదు. నా వళ్లు పాడవుతుందని పాపం దానికి బాధ! పిచ్చి అన్నపూర్ణ ! ఎంత మంచిది. అలాంటి దాన్ని పట్టుకొని కొట్టడానికి నాకు చేతులెలా వచ్చాయో ?! నేను నా భార్య అన్నపూర్ణని తల్చుకుని చాలా బాధపడి పోయాను. బయటనే ఒక వారకి కూర్చున్నాను.

ఆలోచనలు నా మనసు చుట్టూ కందిరీగల్లా ముసురుకున్నాయి.....

మూడురోజులైంది, క్లబ్బులో పేకాట, తాగుడు... తాగుడు... మత్తులో వున్నాను. ఇంటిక్కూడా వెళ్లకుండా జీతం డబ్బులన్నీ పేకాటలో పోగొట్టుకుని బార్‌లో బాకీ పెట్టి మరీ తాగాను. మూడు రోజులు తర్వాత ఇల్లు గుర్తొచ్చి ఇంటికి వచ్చాను. అన్నపూర్ణ నా కోసం ఏడుస్తూ వీధి గుమ్మంలో నించుని వుంది. ఆ ఏడుపు మొహం చూస్తే నాకు చెప్పలేనంత అసహ్యం వేసింది.

"ఎందుకీ వెధవ ఏడుపూ నువ్వూనూ! రోజూ ఏడుపు మొహంతోనే వుంటావు ఏదో కొంపలంటుకుపోతున్నట్టు ! అందుకే పేకాట‌‌ అంతా పోతున్నాది. మొగుడన్నవాడు కష్టాల్లో వుంటే డబ్బు సర్దుబాటు చెయ్యడం తెలీదు, కాని ఏడవడం మాత్రం బాగా వచ్చు." అని నా భార్యని గొరగొరా లోపలికి ఈడ్చుకువెళ్లి నేను అలసిపోయిందాకా కొట్టాను. నా కూతురు సాకేత అడ్డుపడింది.

"ఏంటి నాన్నా ఇది? మీ కోపం మూడు రోజులబట్టి అన్నం, నీళ్లు ముట్టకుండా ఏడుస్తూ కూర్చుంది. అలాంటిదాన్ని పట్టుకుని కొట్టడానికి అసలు మీకు చేతులెలా వచ్చాయి?" అంది సాకేత నన్ను నిలదీస్తూ..

నాకు సాకేత మీద కోపం వచ్చింది. బి.కామ్ పాసయి ప్రయివేట్ బ్యాంకులో వుద్యోగం చేస్తూ ఇంటి బరువు బాధ్యతల్ని తన నెత్తి మీద వేసుకుంటున్నాదన్న సంగతి నాకా సమయంలో గుర్తుకు రాలేదు.

తాగిన మత్తు ఇంకా వదల్లేదు నాకు.

"ఏంటీ ! పెద్దా - చిన్నా లేకుండా ఆ వాగుడు ! మన ఇంటా - వంటా లేదు పెద్ద వాళ్లకి ఎదురు జవాబులు చెప్పడం!" అరిచాను నేను.

"తాగుడు మన ఇంటా - వంటా వుందా?" అంది సాకేత రోషమని.

## జ్యోతిష్మతి సునీతా మీనన్

విమానంలో ఉద్యోగిని కావలసిన సునీతామీనన్ ఒక టారట్ కార్డ్ రీడర్ (చిలకజ్యోతిష్కుడు వంటి వాడు) ఆమె ముమ్ముందు 'టారట్ కార్డ్ రీడర్'గానే స్థిరపడుతుందనటం. ఆకస్మిక సంఘటనే అయినా ఆమె ఆ విద్యను అభ్యసించి 'జూమ్' టి.వి. ఛానల్‌లో 'కాస్మిక్ ఛాట్' అనే కార్యక్రమం ద్వారా టారట్‌కార్డ్ రీడర్‌గా ఆమెకు లభించిన కీర్తి ప్రచారాలు సాధారణమేమీ కాదు.



అసలామె అపాయింట్‌మెంట్ దొరకటమే గగన కుసుమం. అలా నెలల తరబడి నిరీక్షించాల్సిందే. కరణ్ జోహార్, ఏక్తాకపూర్ వంటి ప్రముఖులు ఆమె క్లయింట్‌లు. ప్రతివాళ్లకు తన జ్యోతిష్యంపై నమ్మకం ఉన్నా లేకున్నా ఆమె ఖాతాదారులకు కొరతలేదు.

వెంటనే చాచి లెంపకాయ కొట్టాను. సాకేతకి కళ్లు బైర్లు కమ్మాయి. అక్కడే చతికిల పడిపోయింది. అన్నపూర్ణ ఓ మూల కూర్చుని ఏడుస్తూ వుంది. నేను వాళ్ల ఖర్మానికి వాళ్లని వదిలేసి గదిలోకి వెళ్లి పడుకున్నాను. ఉదయం లేచేసరికి మత్తు దిగిపోయింది. అన్నపూర్ణ వంట చెయ్యలేదు. నేను ఏమీ తినకుండానే ఆఫీసుకి వెళ్లిపోయాను. నా జీవితం నా అలవాట్లకి సరిపోవడం లేదు. లంచం మరిగాను. చాలా వరకు లంచం డబ్బు తీసుకోవడం అలవాట యింది. కాని విధి వక్రించింది. ఎవరి మోసా లైనా ఎన్నాళ్లు దాగుతాయి? ఆఫీసుకెళ్లగానే సస్పెన్షన్ ఆర్డరు నా చేతిలో పెట్టారు. "సిగ్గు"ని అక్కడే వదిలేసి ఇంటికి వచ్చాను. సాకేతకెలా తెల్సిపోయిందో "తండ్రి"నని చూడకుండా చీవాట్లు పెట్టింది. అన్నపూర్ణ మళ్లీ ఏడుపు ! వెధవ ఏడుపు భరించలేకపోతున్నాను. మన శ్శాంతి కోసం మంగతాయారు దగ్గరకు వెళ్లాను. మంగతాయారు ఈ మధ్యనే నాకు పరిచయం అయ్యింది. ఆమె నగలు, హొయలు, కొంటె చూపులు, కళ్లల్లోని కైపులు, పెదవి విరుపులు, రెచ్చకొట్టే అందాలు నన్ను బాగా ఆకట్టు కున్నాయి. పర్సు బరువుచూసి దగ్గరకు రానిచ్చేది మంగతాయారు. ఇప్పుడు వుద్యోగం లేదు. మంగతాయారు నన్ను రానివ్వడం లేదు. అన్నపూర్ణ పక్కన పడుకుంటే మంగతాయారే జ్ఞాపకం వచ్చేది. నాకు ఉద్యోగం లేదు. తాగ డానికి డబ్బులేవు. ఇంట్లో సామాను ఒక్కొక్కటి మెల్లగా ఎవరికీ తెలియకుండా అమ్మేసి తాగడం మొదలెట్టాను. ఇంట్లో వాళ్లకి తెల్సిపోయింది. ఇంట్లో గొడవలు ఎక్కువయ్యాయి. పిల్లలు నన్ను తిడుతున్నారు. అన్నపూర్ణ రోజూ ఏడుపే. ఇల్లంటే విసుగొచ్చింది. మంగతాయారు మీద మోజు తగ్గలేదు. ఒకరోజు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా మంగతాయారింటికి వెళ్లిపోయాను. సరిగ్గా ఆ సమయంలో మంగతాయారు మనీ బాగా ఉన్న మరో మగాడి కౌగిట్లో కరిగిపోతూ కమ్మని కబుర్లు చెప్తోంది. ఆ దృశ్యం నేను చూడలేకపోయాను. మనసు దహించుకు పోయింది. వళ్లు మండిపోయింది. అటువైపు పళ్లు కోసుకునే కత్తి కనిపించింది. అది తెచ్చి మంగతాయారుని పొడిచాను. రెండు మూడు కత్తిపోట్లకి మంగతాయారు నేల కూలింది. నా కోపం, కసి చల్లారాయి. కాని ఫలితంగా జైలు గోడలు నన్ను పలకరించాయి.

జైల్లో వున్న నాకు మనశ్శాంతి కరు వైంది. గతంలో నేను చేసిన తప్పులు, నేరాలు, పాపాలు అన్నీ సినిమా రీళ్ల లాగ కళ్లముందు ప్రత్యక్షమయ్యాయి. నాకు పశ్చాత్తాపం మొద లైంది. కాని ఏం చెయ్యను? చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టయింది. దానికి తోడు విపరీతమైన తాగుడు అలవాటు వల్ల నా లివరు పూర్తిగా పాడైపోయిందని జైలుడాక్టరు చెప్పాడు. నేను అట్టే రోజులు బ్రతకనని నాకు తెలుసు. పోనీ ! నేను బ్రతికుండి ఎవర్ని ఉద్ధరించాలి? అనుకున్నాను విరక్తిగా. నా మెదడు సరిగ్గా పని చెయ్యడం లేదు. చిక్కిశల్యమై పోయాను. రోజులు లెక్కపెడుతున్నాను. చావుకి దగ్గర వడుతున్న కొద్దీ నాలో ఏవో ఆలోచనలు.... నా వాళ్లని చూడాలని, వాళ్లతో మాట్లాడాలని, క్షమించమని అడగాలని, ఇహమీదట మంచిగా వుంటానని చెప్పాలని... ఇలా ఎన్నో అను కున్నాను, కాని నన్ను చూడ్డానికి నా వాళ్లు ఎవరూ రాలేదు. నేను జైల్లో వున్నానని వాళ్లకి తెలుసో లేదో? తెలిస్తే ఎవరు వచ్చినా రాక పోయినా అన్నపూర్ణ మాత్రం వస్తుంది.... అనుకున్నాను, ఎవరిచేత కబురు పంపాలి? పాపం అన్నపూర్ణ ఇప్పుడేం చేస్తున్నాదో? సాకేత ఉద్యోగం చేస్తున్నాది. డబ్బుకు లోటు లేదు. మాధవ్ బాగా చదువుతాడు. అప్పుడే ఇంటరు సెకండియరుకి వచ్చేడు. పెళ్లాం, పిల్లల్ని చూడా లని వుంది. అన్నపూర్ణ ఇక్కడికి వస్తే క్షమించమని అడగాలని నా మనసు కొట్టుకు పోతోంది. కాని ఆ దేవుడు నా తప్పులకి, పాపాలకి చాలా పెద్ద శిక్షే విధించాడు.

ఆరోజు జైల్లో వున్న నాకు, నా శరీరం లోని బాధలన్నీ ఎవరో చేత్తో తీసేసి నట్టుగా అనిపించింది. నా శరీరం దూదిపింజె కంటే తేలిగ్గా వున్నట్టు, నేను గాల్లో ఎగిరి పోతున్నట్టు అనిపించింది. ఏమిటో వింత అనుభూతి! నేను ఎక్కడికి వెళ్లిపోతున్నాను. నా ప్రాణాలు గాల్లో కల్సిపోతున్నాయని నాకప్పుడు తెలియ లేదు. నేను ఏజన్మలో చేసుకున్న సుకృతమో నాకు తెలీదు కాని గతజన్మ నాకు గుర్తుం డేలా చేసాడు ఆ దేవుడు !.....

నేను తెల్లవార్లూ ఆ ఇంటిముందే తచ్చాడాను. నేనెవరినో వాళ్లందరికీ చెప్పి గత జన్మ జ్ఞాపకాలని వాళ్ల ముందు పరిచి క్షమించ మని అడిగి వాళ్లల్లో ఒకడుగా

## ఆహార ఆరోగ్య నిపుణురాలు రష్మీ ఉదయ్‌సింగ్

డిప్యూటీ ఇన్‌కంటాక్స్ కమీషనర్ రష్మీ ఉదయ్‌సింగ్ భారతదేశపు ఆహారాల జాబితాను వివిధ జాతీయ దినపత్రికలలో కాలమ్ వ్రాయటం ద్వారా జీవం పోశారు. ఆరోగ్యవంతంగా జీవించటం ఎలా అనే అంశంపై ఆమె వ్రాసిన ఎనిమిది పుస్తకాలు, గుడ్ ఫుడ్ గైడ్‌లు, టెలివిజన్ కార్యక్రమాలు జనాదరణ పొందాయి.

కాకా హోటళ్ళ నుంచి ఫైవ్‌స్టార్ హోటళ్ళ లోనికి ప్రవేశించి అక్కడి వారికి ఏ వంటకం ఆరోగ్యానికి మంచిది ఏ విధంగా అనేవి ఆమె ప్రత్యక్షంగా కూడా చెబుతుంటారు. ఆమె 'ఫుడ్‌లైన్' కాలమ్ పాఠకులే కాకుండా చిరు ఆహార తయారీదార్లకు కూడా ప్రబోధాత్మకంగా పని చేసింది. ఈ సందర్భంగా సింగ్ నిర్వహించిన 'వర్క్‌షాప్'లకు 'వంట యాత్రలకు' విశేష స్పందన లభించింది.



'అధికారం కొంత అవరోధంగా ఉన్నా నా కలం ద్వారా నేను చెప్పాలనుకున్న మంచి విషయాలను సంతృప్తికరంగా చెప్పగలుగుతున్నాను. చిన్న తరహా ఆహార తయారీ దార్లకు కూడా మంచి ఆహారం పై అవగాహన పెంచుతున్నాను" అంటారు రష్మీ ఉదయ్ సింగ్.

నిల్చిపోవాలని నా తాపత్రయం. పొద్దున్నే ఆ ఇంటి తలుపులు తెరుచుకున్నాయి. అది నా ఇల్లే. కాని లోపలికి వెళ్లడానికి ఏదో జంకు నన్ను అడ్డేస్తోంది. మాధవ్ వీధిలోకొచ్చాడు. నేను కనిపించాను. వెంటనే నన్ను చూసి అసహ్యించుకుని చిరాగ్గా లోపలికి వెళ్లిపోయాడు. వాళ్ల మాటల్ని బట్టి మాధవ్‌కి ఒక పాప వుందని తెల్సింది. నా మనవరాల్ని ఒకసారి చూడాలనిపించి ఓపిగ్గా నుంచున్నాను. ఇంతలో పాలపాకెట్లకోసం వాళ్లమ్మతో పాటు పాప వచ్చింది. పాప భలే ముద్దొస్తున్నాది. క్యూట్ బేబీ ! సంతోషం పట్టలేక పాప చుట్టూ తిరగడం మొదలెట్టాను. కాని నన్ను చూసాక మాధవ్ అప్పటికే మనసులో ఒక నిర్ణయం తీసుకున్నాడని నాకు తెలీదు. బాగా ఎండెక్కింది. పదిగంటలు దాటినట్టుంది. నేను ఆ ఇంటి ముందు అలాగే నించున్నాను. నా ఇల్లు, నా పెళ్లాం, నా పిల్లలు! వాళ్లని వదిలి నేనెక్కడికి పోగలను? వాళ్లతో మాట్లాడాలని నా ప్రాణం కొట్టుకుపోతోంది! ఇంతలో మునిసిపాలిటీ వేన్ వచ్చి ఆగింది. మాధవ్ వాళ్ళతో "తీసుకుపోండి." అంటున్నాడు ! నన్ను గొరగొరా ఈడ్చుకు వెళ్లి ఆ వేన్‌లో పడేసారు పనివాళ్లు !

"బాబూ ! మాధవ్ ! నేను మీ నాన్ననురా." అని చెప్పాలనిపించింది. కాని భౌ... భౌ... శబ్దం తప్ప మరేదీ నా నోట్లోంచి రావడం లేదు.

నాకు చాలా ఏడుపొచ్చింది !!?

## స్నానం చేసినా 'అతిస్వేదనం' వస్తే



ఇది చాలా అరుదైన రుగ్మత. స్నానం చేశాక కూడా అతిగా చెమట పట్టడం,వరుస తుమ్ములు, పడిశం కూడా తరుచు వస్తుంటాయి. అతి స్వేదనం ఆరోగ్యసమస్యే. ఎవరైనా హోమియో పతి వైద్యుని సంప్రదిస్తే మంచిది. సాధారణంగా వారు ఫ్లోరిక్ యాసిడ్, కాలీకాబ్ హెపార్ సల్ఫ్, నేట్రమూర్ సల్ఫర్ వంటివి ఇస్తుంటారు. అధికంగా దుమ్ము, ధూళికి శరీరం గురి కావడంవల్ల పోలెన్, ఘాటైన వాసనలు, వాతావరణంలో మార్పు వంటి కారణాలు పై రుగ్మతలకు కారణాలు. అలియంసెపా, బ్రయోనియా, రూస్టాక్స్, ఆర్సెనికమ్ ఆల్బమ్ అనే మందులు ఇస్తారు. ఎంత డోస్‌లో, ఎంతకాలం తీసుకోవాలి అనేది మాత్రం ఆ వైద్యనిపుణుని సలహా ప్రకారం వాడవలసి ఉంటుంది.

ఈ రుగ్మతకు ఒక ఆయుర్వేద వైద్య ప్రక్రియ కూడా ఉంది. 'అగస్త్య రసాయనం' అనే ఔషధాన్ని ఒక చెంచాడు పరిమాణంలో మధ్యాహ్నం, రాత్రి భోజనం తరువాత తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి.


### చందా కూపను

(క్రొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు : ..............................................

పత్రిక పంపవలసిన

పూర్తి చిరునామా :..........................................

..........................................................

..........................................................

..........................................................

ఫోన్ నెం : పిన్ [ ]

Sub Code No. [ ]

Amount Rs : ..............................................

D.D / Cheque / M.O. No: ................. Date :.................

To be drawn in favour of "Chinuku" Payable at Vijayawada, For outstation Cheques please add Rs. 50/- (for amount upto Rs. 1000/-) and Rs. 65/- (for amounts above Rs. 1000/-) towards Bank collection Charges.

Receipt No :

Date : Signature

చినుకు మాసపత్రిక 32

27, 28. 3వ అంతస్థు,దత్తాస్ నయాబజార్,
రాజ్ యువరాజ్ థియేటర్స్ ఎదురుగా,
గాంధీనగర్, విజయవాడ - 520 003.